తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | గురువారం | 08 - 10 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజిలు : 2

# కాంగ్రెస్ బుజిలాపురం గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నిక

## కౌన్సిలర్ అనురాధశ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్న కార్యకర్తలు

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నూతన గ్రామశాఖను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్ మొగుళ్ల అనురాధశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నట్టు ప్రకటించారు. గ్రామశాఖ అధ్యక్షునిగా ఆకుల రవి, ఉపాధ్యక్షునిగా చింతల నారాయణరెడ్డి, ప్రధానకార్యదర్శిగా చుక్క కిరణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా చేతరాశి వీరస్వామి, చింతల వెంకట్‌రెడ్డి, భూపతి బుచ్చిరాములు, మలిపెద్ది రాంరెడ్డి, సోమ వెంకన్న ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మలిపెద్ది రజితరాంరెడ్డి, మాజీ సర్పంచ్ చేతరాశి వీరస్వామి, దేవస్థాన కమిటీ చైర్మన్లు బొనుగ ఉపేందర్‌రెడ్డి, కాసగాని



నర్సింహ, మాజీ చైర్మన్ మొగుళ్ల నర్సిరెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చింతల వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.